క్లుప్తంగా

మానవత సదన్ తనిఖీ



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవత సదన్‌ను శుక్రవారం తహసీల్దార్ ప్రభాకర్ తనిఖీ చేశారు. పిల్లలకు అందించే భోజనాన్ని పరిశీలించారు. పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని కేర్ టేకర్ రమేష్‌కు సూచించారు.డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ సంతోష్ ఉన్నారు.

వికారాబాద్ రైతుల క్షేత్ర సందర్శన



జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎంకేపీఎం పసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘాన్ని శుక్రవారం వికారాబాద్ జిల్లా రైతులు సందర్శించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన బాకాపూర్, మేడికొండ, గంగుపల్లి గ్రామాలకు చెందిన సుమారు 45మంది రైతులు ఎంఎస్ఎంఈ నుంచి మంజూరైన పసుపు ఉత్పత్తిదారుల సంఘాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘం ప్రయోజనాలను డైరెక్టర్ పొట్కురి తిరుపతిరెడ్డి రైతులకు వివరించారు. ప్రతినిధులు దినేష్, శ్రీనివాస్, జీఎంకేపీఎం డైరెక్టర్ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ రూరల్: హైదరాబాద్‌లో డిసెంబర్ 1న రాష్ట్రస్థాయి దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మేళనంలో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించడం, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. పెద్ద సంఖ్యలో దివ్యాంగులు హాజరుకావలన్నారు.

అడవులను కాపాడటం అందరి బాధ్యత

ఇందల్వాయి: అడవులను కాపాడటం అందరి బాధ్యత అని ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణం మార్పుల్లో భాగంగా ఆడవుల్లో ఆకు రాలుతుందని ఈ తరుణంలో అడవుల్లో కార్చిచ్చు అంటుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. పశువుల కాపర్లు, తునికాకు సేకరించే వారు, రైతులు అడవుల్లో నిప్పు పెట్ట వద్దని ఆయన సూచించారు. అడవుల్లో నిప్పు అంటుకుంటే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. అటవీ సంపదను, వన్య ప్రాణుల ఆవాసాలను కాపాడే బాధ్యతను అందరు స్వీకరించాలని తెలిపారు.

సర్వశిక్ష ఉద్యోగుల నిరసన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట శుక్రవారం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసన తెలిపారు. తక్షణమే తమకు పేస్కేల్ అమలుచేయాలని, ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రకాష్, ప్రభాకర్, దశరథ్, మెసెంజర్ అప్సర్, భూలక్ష్మి, సీఆర్పీ అరుణ యమున తదితరులు పాల్గొన్నారు

మానసిక ఆరోగ్యంపై అవగాహన



నిజామాబాద్ అర్బన్: కోటగల్లిలోని శంకర్‌భవన్ పాఠశాలలో శుక్రవారం సూర్య హెల్త్ ఆర్గనైజేషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా మానసిక వైద్యనిపుణులు రవితేజ మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించడం, కోపాన్ని అధిగమించడం సహ పలు అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ఎం మల్లేష్, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- నగరంలో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన



నగరంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నిజామాబాద్ నాగారం: నాణ్యతతో రోడ్డు పనులు చేపట్టాలని రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలో రోడ్డు విస్తరణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. నగరంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి దేవిథియేటర్ చౌరస్తా వరకు కిలో మీటర్ మేర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇతరత్ర అవసరమైన చోట్ల పనులు చేపడుతారని పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ముత్యాల సునీల్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, బాడ్సీ శేఖర్‌గౌడ్, జావిద్ అక్రమ్, ఆర్అండ్‌బీ ఎస్ఈ వసంత్‌నాయక్, ఈఈ సురేష్, డిప్యూటీ ఈఈ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో నూతన రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. గన్నారం చిన్న వాగుపై వంతెన నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి

నిజామాబాద్ రూరల్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన దిశగా చదవాలని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నగర శివారులోని ఆర్‌బీవీఆర్ఆర్ స్కూల్ 42వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనేకమంది పేద, మధ్య తరగతి విద్యార్థులను పాఠశాలలో చదివిస్తున్నందుకు స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ యజమాన్యం అతిథులను సన్మానించింది. స్కూల్ ప్రతినిధులు మహేందర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జగత్‌రెడ్డి, అమర్‌దీప్‌రెడ్డి, సువర్ణ రెడ్డి, సాయిరెడ్డి, సృజిత్‌రెడ్డి, హెచ్ఎం వీనారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.



మంత్రి కోమటిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సన్మానం..

మోపాల్/నిజామాబాద్ రూరల్: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి సన్మానించారు. ఫిషరీష్ జిల్లా చైర్మన్ బోర్గాం శ్రీనివాస్, డీఎఫ్‌సీఎస్ చీఫ్ ప్రమోటర్ కస్ప శ్రీనివాస్, డీసీసీ డెలికేట్ జవాజీ రమేష్, కోర్వ రాజేందర్, శివ లింగం వంశీ, ముకుందంరెడ్డి, వినోద్ పాల్గొన్నారు.



మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డిలను సన్మానిస్తున్న ఆర్‌బీవీఆర్ఆర్ స్కూల్ ప్రతినిధులు

సింహగర్జనకు తరలిరావాలి



నగరంలో మాట్లాడుతున్న గైని గంగారాం



డిచ్‌పల్లిలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాల మహానాడు ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జనకు జిల్లాలోని మాలలు తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గైని గంగారాం అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. జిల్లాలోని మాలలు, మేధావులు అందరు పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. కోకన్వీనర్లు నీరడి లక్ష్మణ్, కామారెడ్డి జిల్లా చైర్మన్ బంగారు సాయిలు, బీంరావ్‌గైక్వాడ్, జిల్లా మాలమహానాడు అధ్యక్షులు సక్కివిజయ్‌కుమార్, నాయకులు రాజేంధర్, ప్రభంజన్, కేశ్‌పల్లి రవి,ఆనంద్,చంద్రశేఖర్,రాజు,అశోక్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మాలల సింహగర్జన సభకు తరలిరావాలని మాల మహానాడు నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు తలారి సాయన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నీరడి పద్మారావు పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం డిచ్‌పల్లిలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు పోతే ప్రభాకర్, న్యాస రాజేశ్వర్, ప్రమోద్, పత్తి ఆనంద్, రామరాజు, భాస్కర్, కాంతారావు, పవన్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



శంభులింగేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీరామ్ రవీందర్, పద్మ, గాండ్ల లింగం, కిషోర్ జూనియర్ అసిస్టెంట్ అమ్మారావు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



నీలకంఠేశ్వరాలయంలో..

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మోకాన్‌పల్లిలో విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్



పెర్కిట్ కేజీబీవీలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

పెర్కిట్(ఆర్మూర్)/వర్ని/కమ్మర్‌పల్లి/నవీపేట : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సిబ్బందికి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను స్థానిక అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈమేరకు శుక్రవారం నవీపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలు, కళాశాలలను అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే పెర్కిట్ కేజీబీవీ పాఠశాలను ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వర్ని మండలంలోని వడ్డేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో వెంకటేష్ తనిఖీ చేశారు. పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగది, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించి శుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో ఎంఈవో ఆంధ్రయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు ఉపయోగించాలని, వంట పాత్రలు శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఆయా మండలాల అధికారులు, పాఠశాలల సిబ్బంది ఉన్నారు.

సర్కార్ దవాఖానాలను బలోపేతం చేయాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సర్కార్ దవాఖానాలను బలోపేతం చేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి, పీవైఎల్ జిల్లా అధ్యక్షురాలు అనీస్ అన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని, ప్రైవేట్ ఆస్పత్రులను శుక్రవారం వారు సందర్శించారు. కార్పొరేట్ ప్రయివేట్ ఆస్పత్రులలో ఫీజుల దోపి డీని అరికట్టాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు కమీషన్ల వ్యవహారంతో రోగులపై అధిక భారం పడుతుందన్నారు. నాయకులు మనోజ్, మోహన్, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని పూజిత రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం పురుషోత్తమాచారీ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని శుక్రవారం ఆయన అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, పీటీ యాదగిరి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమ్‌లాల్‌కు సన్మానం



నిజామాబాద్ రూరల్: జిల్లాకు చెందిన కవి ప్రేమ్‌లాల్ ఇటీవల రాష్ట్రస్థాయిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు పొందారు. ఈసందర్భంగా నగరంలో శుక్రవారం ఆయనను స్వరాంజలి అధ్యక్షుడు వేముల శేఖర్ సన్మానించారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

అధ్యాపకుడి మృతిపై సంతాపం

నిజామాబాద్‌అర్బన్: కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు గోవర్దనగిరి శుక్రవారం మధ్యాహ్నం కళాశాలలో అకస్మాత్తుగా మృతి చెందాడు. ఆయన మృతిపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా ప్రిన్సిపాల్ సంఘం ఉపాధ్యక్షుడు గంధం బుద్ధిరాజ్, ప్రభుత్వ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి భాస్కర్, గడ్డం లక్ష్మీనారాయణ, కోటగిరి అధ్యాపకులు సంతాపం ప్రకటించారు.

విఠలేశ్వరాలయంలో జడ్జి పూజలు



రుద్రూర్: మండల కేంద్రంలోని పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసి ఆకాశ దీపం వెలిగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్జిని సత్కరించారు. అర్చకులు రామశర్మ కులకర్ణి, నారాయణ రావ్ కులకర్ణి, ఆలయ కమిటి సభ్యులు కర్క అశోక్, కౌలస్ గంగాధర్, మహిళ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

వేసెక్టమీలను ప్రోత్సహించాలి

రెంజల్(బోధన్): కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లలో వేసెక్టమీలను ప్రోత్సహించాలని మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కుటుంబ నియంత్రణలో మగవారి పాత్రపై అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలని పేర్కొన్నారు. 4న బోధన్‌లోని జిల్లా ఆస్పత్రిలో వేసెక్టమీ శిబిరం ఉంటుందని వివరించారు. కరిపే రవీందర్, రాణీ, లక్ష్మి నారాయణ, ఉజ్మా పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను విస్మరించిన ప్రభుత్వం

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ వసతి గృహలు, గురుకులాలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా ప్రధాన కార్యాదర్శి నిఖిల్ అన్నారు. పట్టణంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని కేటాయించాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. శనివారం నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలన్నారు.

విద్యుత్ శాఖ పొలం బాట

రుద్రూర్: కోటగిరి శివారులోని వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. అధికారులు విద్యుత్ సరఫరా గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌కో ఏఈ బుజ్జిబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, లైన్‌మన్ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష



మోపాల్‌లో పరీక్ష ప్రశ్నాపత్రాలను ఆవిష్కరిస్తున్న గణిత ఉపాధ్యాయులు



జక్రాన్‌పల్లిలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/సిరికొండ/జక్రాన్‌పల్లి: మోపాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా టీఎంఎఫ్ మోపాల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నరేష్‌కుమార్, శ్రీధర్ మాట్లాడుతూ.. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి డిసెంబర్ 22 సందర్భంగా ప్రతి ఏడాది మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో గణిత ప్రతిభా పరీక్ష పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సిరికొండలో నిర్వహించిన గణిత ప్రతిభ పరీక్షలో ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి తెలిపారు. జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించి మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ఎం గోపాలచారి, శ్రీనివాస్, లింగన్న, ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, భాగ్యలక్ష్మి, స్వప్న, చంద్రకళ, విద్యాసాగర్, రచన, పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గంట అశోక్, మండల అధ్యక్షుడు గోపి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, వినోద్, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో ప్రతిభ చూపిన విద్యార్థులు

అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

ఆర్మూర్: ఆర్మూర్‌లోని బీజేవైఎం నాయకుల ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి మందుల బాలు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు కలి గోట ప్రశాంత్, పెద్దోళ్ల భరత్, నరేష్‌చారి తదితరులు ఉన్నారు.

నేడు మోపాల్‌లో రైతు పండుగ

మోపాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు పండుగను మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఏవో సౌమ్య ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, రైతు బీమా, తదితర రైతు సంక్షేమ కార్యక్రమాలు పురస్కరించుకుని ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈసందర్భంగా మోపాల్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం, రైతులతో ముఖాముఖి ఉంటుందని, కావున రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,800	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	73,630	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
జీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
జిర్నసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	అమరన్(తెలుగు)-10.25 భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35 రోటీ కపడా రొమాన్స్ - 4.30 10.30
స్క్రీన్-3	మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00. 7.35,10.30 ఇష్క్(తెలుగు)-1.30 రోటీ కపడా రొమాన్స్(తెలుగు)-4.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00 , 7.00. 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05
స్క్రీన్-2	మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25. 6.45. 9.10 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-తెలుగు-3.50
స్క్రీన్-3	ఝాన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25 ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45 భైరతి రణగల్(తెలుగు)-4.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.25 జీబ్రా(తెలుగు)- 10.40
స్క్రీన్ -4	కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-(తెలుగు)-10.05 రోటీ కపడా రొమాన్స్ (తెలుగు)-1.00,7.15 ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15 భైరతి రణగల్(తెలుగు)-10.30
లలితామహల్	భైరతి రణగల్(తెలుగు)
దేవి	జీబ్రా(తెలుగు)-11.15,6.15 మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	ఇష్క్ (తెలుగు)